# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

www.ntnews.com
/ntdailyonline

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 27.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+16/12 Pages: 14 +4+16/12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 142 ‖ వెల (Price) రూ.6.50


శుక్రవారం, సూర్యోదయం: 6-12, సూర్యాస్తమయం: 5-47. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి ఉదయం 6-57, తదుపరి చతుర్దశి తెల్లవారుజామున 4-17 వరకు. నక్షత్రం: ఉత్తరాభాద్ర ఉదయం 9-24 వరకు, తదుపరి రేవతి. వర్జ్యం: రాత్రి 8-28 నుంచి రాత్రి 9-57 వరకు. రాహుకాలం: ఉదయం 10-33 నుంచి ఉదయం 11-59 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-32 నుంచి ఉదయం 9-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-22 నుంచి పగలు 1-09 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 5-18 నుంచి మర్నాడు ఉదయం 6-46 వరకు.



గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో జరిగిన ప్రజాఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్

# దమ్ము చూపాలె.. దుమ్ము లేపాలె

## ఆ దుమ్ములో ప్రతిపక్షాలు కొట్టుకుపోవాలె: సీఎం కేసీఆర్

పైసలు పట్టుకుని వచ్చే బేహారులు. పూటకో పార్టీ మార్చే బేహారులు. ఏమైనా చేస్తరు. ముంచినా ముంచుతరు. వాళ్లకు నియమం లేదు. సిద్ధాంతం లేదు. నిబద్ధత లేదు. నిన్నొక పార్టీ. ఇయ్యాలొక పార్టీ. రేపొక పార్టీ. కేవలం డబ్బు మదంతోని, అహంకారంతోని ఏదయినా చేయగలుగుతం అని భ్రమలో ఉన్నరు.

ఇప్పుడు మాట్లాడుతున్న నాయకులు, సిపాయిలు తెలంగాణ రాకముందు ఎవరి బూట్లు తుడిచారో.. ఎవడేం పనిలో ఉన్నారో తెలుసు. నాడు పక్షిలాగా ఊరూరు తిరిగి, యావత్తు తెలంగాణను ఉద్యమంగా మలిచి, పోరాడి, రాష్ట్రాన్ని సాధించుకున్నా.

ఇన్నేండ్లు మీ బిడ్డగా నేను పోరాటం చేశాను. ఇప్పుడు మీరు పోరాటం చేయాల్సిన సమయం వచ్చింది. ఇక కొట్లాడే బాధ్యత మీదే. తెలంగాణను కాపాడుకోవాల్సింది మీరే.



వనపర్తిలో మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి కేసీఆర్ విజయసంకేతం

- కేసీఆర్ దమ్ము ఎంతనో దేశం మొత్తానికి తెలుసు
- 24గంటల కరెంటు ఇస్తున్నది ఒక్క తెలంగాణలోనే
- ప్రధాని సొంతరాష్ట్రంలో కూడా పూర్తిగా కరెంటిస్తలేరు
- కాంగ్రెస్ కోతలకు కర్ణాటక రైతులొచ్చి ధర్నా చేస్తున్నరు
- ముస్లింలను మరింత పేదరికంలోకి నెట్టింది ఆ పార్టీయే
- దేశంలో రైతుబంధు పథకాన్ని పుట్టించిందే కేసీఆర్
- రాజకీయ, ధన బేహారులకు ఓటుతో బుద్ధిచెప్పాలి
- కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ మళ్లీ కుక్కలు చింపిన విస్తరే
- గెలిచి, నిలిచిన తెలంగాణను కాపాడుకోవాల్సింది ప్రజలే
- వలసల వనపర్తిని వరిపొలాల వనపర్తిగా మార్చినం
- ప్రతిపాదనలో గిరిజనేతరులకూ పోడు పట్టాల అంశం
- అచ్చంపేట, వనపర్తి, మునుగోడు సభల్లో సీఎం కేసీఆర్

ఒకడు కొడంగల్ రమ్మంటున్నడు. ఒకడు గాంధీ బొమ్మకాడికి రమ్మంటున్నడు. వాళ్లకు ఒక్కటే చెప్తున్న. కేసీఆర్ దమ్ము ఢిల్లీకి తెలుసు. దేశం మొత్తానికి తెలుసు. కర్ణాటక రైతులు ఇక్కడికి వచ్చి ధర్నా చేస్తున్నరు. ప్రధాని రాష్ట్రంలో కూడా పూర్తి కరెంటు ఇస్తలేరు. నేను 24 గంటల కరెంటు ఇస్తున్న. ఇది కాదా నా దమ్ము? నా ముందున్న జనం దమ్ము కేసీఆర్ దమ్ము కాదా? ఈ దమ్ము మొత్తం బైలెల్లితే దమ్ము.. దుమ్ము లేస్తది. నవంబర్ 30న ఓట్లతో దుమ్ములేవాలె.. ఆ దుమ్ములో ప్రతిపక్షాలు కొట్టుకుపోవాలె!

\- ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 26 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ మళ్లీ కుక్కలు చింపిన విస్తరి అవుతుందని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రజలను అప్రమత్తం చేశారు. తెలంగాణను కాపాడుకోవాల్సింది ప్రజలేనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాజకీయ, ధన బేహారులకు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్‌కే మళ్లీ పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చంపేట, వనపర్తి, మునుగోడులో గురువారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగించారు. 'కేసీఆర్ నీకు దమ్ముందా? కొడంగల్‌కు వస్తవా? కొడవలి పట్టుకొని వస్తవా? గాంధీ బొమ్మ › 2వ పేజీలో

**నేటి కేసీఆర్ టూర్** | పాలేరు, మహబూబాబాద్, వర్ధన్నపేటల్లో ప్రజా ఆశీర్వాద సభలు



## బారాబర్ నం.1

అంధకారం నుంచి వెలుగు జిలుగులు.. అభివృద్ధిలో సరికొత్త రికార్డులు

సాగు విస్తీర్ణమైనా, సగటు ఆదాయమైనా రంగమేదైనా తెలంగాణ జైత్రయాత్ర

ఐదు రెట్లు పెరిగిన మెడికల్ కాలేజీలు తెలంగాణలో తెల్లకోటు విప్లవం

ఐటీ ఉద్యోగాల్లో రాష్ట్రమే మేటి ఆదర్శ గురుకులాల్లో మనకెవరు సాటి?

డజన్ సూచీల్లో భారత యావరేజీని దాటేసిన అభివృద్ధి విజన్..

12 రంగాల్లో అప్రతిహత తెలంగాణ

.. విశ్లేషణాత్మక కథనం నేటి ఎన్నికల ప్రత్యేక అనుబంధం 'జైత్రయాత్ర-2023లో

• కన్నీటి ట్యాంకర్లు



కర్ణాటకలో కరెంటు కోతల తీవ్రతకు అద్దంపడుతున్న దృశ్యమిది. అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగుకు గంటసేపైనా విద్యుత్తు సరఫరా చేయడంలేదు. ఫలితంగా పలు జిల్లాల్లో పంటలు ఎండిపోతున్నాయి. గదగ్ జిల్లా లక్ష్మేశ్వర్ గ్రామంలో రైతులు ట్యాంకర్లతో నీటిని తెచ్చి ఇలా పొలాలను తడుపుకొంటున్నారు.

• కంటినిండా పంటలు



కనుచూపు మేర పుడమికి పచ్చని చీర కట్టినట్టుంది కదూ! చేనుకందిన జలం, చేతికందిన సాయం, కలిసి వచ్చిన కాలం తోడైతే పండే సిరుల పంటలకు భూమికూడా ఆకుపచ్చగా నవ్వుతుందనడానికి ఈ దృశ్యమే ఉదాహరణ. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపాడు గ్రామంలో ఓ చెరువు కింద విస్తారంగా పరుచుకున్న వరిపొలాలు.

# కాంగ్రెస్‌ను నమ్మితే ట్యాంకర్లే గతి!

- కర్ణాటకలో అన్నదాతలకు సాగునీటి గోస
- విద్యుత్తు కోతలతో ఎండుతున్న పొలాలు
- పంట చేజారకుండా రైతుల ప్రయత్నాలు
- అద్దె ట్యాంకర్లతో పొలాలను తడిపే దుస్థితి
- ఎకరానికి 4 వేలు చార్జ్ చేస్తున్నారని ఆవేదన
- రాయచూర్, యాద్గిర్, గదగ్‌లో రైతుల అవస్థలు
- కరెంటు ఆఫీసుల ముందు నిత్యం నిరసనలు

› 11

ఎవుసం ప్రమాదంలో పడితే, మరే ఇతర రంగమూ సరైన మార్గంలో పయనించలేదు.. హరితవిప్లవ పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్ అన్న ఈ మాటలు అక్షర సత్యాలు. అయితే, కర్ణాటక కాంగ్రెస్ సర్కారుకు ఆ సోయి లేకుండా పోయింది. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో కన్నడనాట వ్యవసాయం సంక్షోభం ముంగిట్లో నిలుచున్నది. విద్యుత్తు కోతలతో.. పొలాలకు తగినంత నీటిని సరఫరా చేయలేక రైతన్న పుట్టెడు గోస పడ్తుండు. కరెంటు ఇవ్వాలని ఎంత మొరపెట్టుకొన్నా.. సర్కారు పట్టించుకోవట్లేదు. దీంతో చేసేదేమీలేక, సొంత డబ్బులతో ట్యాంకర్లు తెప్పించుకొని పొలం తడుపుతుండు.

# గాజాలో గ్రౌండ్ ఆపరేషన్

- రంగంలోకి ఇజ్రాయెల్ యుద్ధట్యాంకులు
- లక్ష్యాలపై మెరుపుదాడి చేసి తిరిగి వెనక్కి
- భూతల దాడులు మొదలుపెట్టిన సైన్యం
- ఇండియా-పశ్చిమాసియా-యూరప్ ఎకనమిక్ కారిడార్ వల్లే హమాస్ దాడి
- అమెరికా అధ్యక్షుడు బైడెన్ అభిప్రాయం

› 7

## 8 మంది భారత నేవీ మాజీ అధికారులకు
# మరణశిక్ష

- ఖతార్ కోర్టు సంచలన తీర్పు
- గూఢచర్యం ఆరోపణలపై శిక్ష
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన భారత్
- న్యాయపోరాటం చేస్తామని వెల్లడి

› 11